క్లుప్తంగా

ఎస్పీటీ మార్కెట్‌లో లక్కీడ్రా



లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలను ప్రకటిస్తున్న మార్కెట్ కమిటీ సభ్యులు

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని ఎస్పీటీ మార్కెట్‌లో శనివారం లక్కీడ్రా తీశారు. ఎస్పీటీ మార్కెట్ 35వసంవత్సరం పూర్తి చేస్తు కున్న సందర్భంగా వస్త్రాలు కొనుగోలు చేసిన వినియోగదారులకు వస్త్ర వ్యాపారులు లక్కీడ్రా నిర్వహించారు. ఈ డ్రాలో గెలుపొందిన వారికి పలు రకాల బహుమతులు అందజేశారు. వేస వికాలంలో చివరి డ్రా ఉంటుందని డ్రా గెలు పొందిన వారికి కారు బహుమతి అందజేయ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ ట్రస్టు వ్యవస్థాపకుడు చిలువేరు చంద్రయ్య, ట్రస్ట్ అధ్యక్షుడు మిర్యాల సోమయ్య, సహాయ కార్యదర్శి జెల్ల గణేష్, కార్యదర్శి మిర్యాల రం గయ్య, కోశాధికారి రాపోలు ధర్మయ్య, సూరేప ల్లి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పెండెం వీరాంజనేయులు, కార్యదర్శి సంగెం విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బీఎల్‌ఓగా పద్మ



పద్మకు అవార్డును అందజేస్తున్న కలెక్టర్

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామా నికి చెందిన 75వ నంబర్ పోలింగ్ స్టేషన్ బీఎల్‌ఓగా విధులు నిర్వహిస్తున్న పి.పద్మ నియోజకవర్గ స్థాయి ఉత్తమ బీఎల్‌ఓగా అధికారులు ఎంపిక చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో పద్మకు ఉత్తమ బీఎల్‌ఓ అవార్డును, ప్రశంసాప త్రాన్ని కలెక్టర్ త్రిపాఠి అందజేశారు.

'ఏకశిల'లో ముగిసిన క్రీడలు



చాంపియన్స్ ట్రోఫీతో ఏకశిల విద్యార్థులు

నల్లగొండ : గణతంత్ర దినోత్సవం సందర్భం గా నల్లగొండలోని ఏకశిల అడ్వాన్స్ లెర్నింగ్ పాఠశాలలో నిర్వహించిన క్రీడలు శనివారంతో ముగిశాయి. ఈ పోటీల్లో ఖోఖో, వాలీబాల్, చెస్ వంటి ఆటలు నిర్వహించారు. ఈ పోటీల ముగింపు కార్యక్రమంలో చైర్మన్ తిరుపతిరెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజే శారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సనుప్ నాయ ర్, వైస్ ప్రిన్సిపల్ శాలిని, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ


మర్రిగూడ : మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో శనివారం ట్రైబల్ టీచర్స్ అసోసి యేషన్ క్యాలెండర్, డైరీని ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, కాంప్లెక్స్ హెచ్‌ఎం కళా శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం వైస్ ప్రెసిడెంట్ ఉదావత్ లచ్చిరాం, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సపావత్ వెంకట్‌కుమార్ నాయక్, జిల్లా అధ్యక్షుడు కెతావత్ శ్రీరామ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షురాలు ధరావత్ మం జు, మండల అధ్యక్షుడు రమావత్ విఠల్, ప్రధాన కార్యదర్శి నేనావత్ రమేష్‌లు మాట్లా డారు. కార్యక్రమంలో రమావత్ రమేష్‌బాబు, మండల ఉపాధ్యక్షురాలు సపావత్ సక్కు బాయి, మండల కోశాధికారి బిజిలి తిరుప తయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ : పట్టణంలోని ఆర్‌అండ్‌బీ కార్యాల యంలో శనివారం ఆర్‌అండ్‌బీ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమ్మిడిశెట్టి ఉదయ్‌కుమార్‌ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సెక్రటరీగా మహమ్మద్ ఇలియాజ్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా నెదు నూరి మహేష్, వైస్‌ప్రెసిడెంట్‌గా ఫణిరాజశేఖ ర్, జిల్లా ట్రెజరర్‌గా అశోక్, వైస్ ప్రెసిడెంట్‌గా సతీష్‌ప్రసాద్, మహిళా కార్యదర్శిగా మణి, ఈ సీ మెంబర్లుగా కవిత, మౌనిక ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టీఎన్జీఓస్ అధ్యక్షుడు నాగిళ్ల మురళి, ప్రధాన కార్యదర్శి శేఖర్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, మహబూబ్, జాకీర్ ఉన్నారు.

నిరుద్యోగులకు కల్పతరువు





బొల్లెద్దు గురునాథం మేడిపల్లి బలరాం

నల్లగొండ : నిరుద్యోగ యువతకు కల్పతరు వుగా స్థానిక జెడ్పీ స్టడీ సెంటర్ మారింది. స్టడీసెంటర్‌లో వారికి అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించి పుస్తకాలు ఉంచడం తో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తు న్నారు. దీంతో అక్కడ చదువుకుని నిరుద్యో గులు ఇప్పటి వరకు 38మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారు. తాజాగా నల్లగొండ మండలంలోని శేషమ్మగూడెం గ్రామానికి చెందిన బొల్లెద్దు గురునాథం ఇరిగేషన్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా, అదే గ్రామా నికి చెందిన మేడిపల్లి బలరాం జూనియర్ టెక్నికల్ అధికారిగా రోడ్డు భవనాల శాఖలో ఉద్యోగం పొందాడు.

నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- మాస్టర్ ప్లాన్ జీఓ విడుదల చేసి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తాం
- మున్సిపల్ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



కౌన్సిల్ వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి చిత్రంలో చైర్మన్, కమిషనర్

నల్లగొండ టూటౌన్ : కొత్త మాస్టర్ ప్లాన్ జీఓ (నేడు) విడుదల చేసి నల్లగొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ పాలకవర్గం చివరి సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరంగల్ నగరానికి దీటుగా నల్లగొ ండ పట్టణాన్ని మారుస్తానని, పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ 53కిలోమీటర్లు పూర్తి అయ్యిం దని, దీనిని వచ్చే డిసెంబర్‌లోగా పూర్తి చేస్తామ న్నారు. అమృత్ స్కీం ద్వారా తాగునీటి ట్యాంకుల నిర్మాణం జూన్ నెలాఖరులోగా పూర్తి చేసి ప్రతి రోజు ఇంటింటికి తాగునీరందిస్తామన్నారు. వైఎస్సార్ విగ్రహం నుంచి మెడికల్ కాలేజీ వరకు డివైడర్లు ఏర్పాటు చేస్తామని, మెడికల్ కాలేజీ దగ్గర డెంటల్ కాలేజీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లతీఫ్‌సాహెబ్ గుట్టపై, కాపురాల గుట్టపైకి రోడ్లు వేస్తామని, ఇప్పటికే టెండర్లు పిలిచినట్లు తెలిపారు. బక్కతాయికుంటకు లిఫ్ట్ ఏర్పాటు చేసి నింపుతామని, రూ.100కోట్లతో ముషంపల్లి రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. మూడు నెలల్లోనే సబ్‌స్టేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సొరంగ మార్గానికి రూ.3వేల కోట్లు మంజూరు చేయించి తాను అమె రికా వెళ్లి పరికరాలు తెప్పించినట్లు తెలిపారు. భాష మార్చుకోకపోతే 25వేల ఓట్ల నుంచి 5వేలకు మెజార్టీ పడిపోతుందని పరోక్షంగా బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిని విమర్శిం చారు. వైఎస్సార్ విగ్రహం సమీపంలో 55ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, సీఎంతో మాట్లాడి అక్క డే పేదలకు ఇండ్లు కట్టిస్తానని అన్నారు. అన ంతరం చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర పాలకవర్గ సభ్యు లను శాలువాలు, మెమొంటోలతో మంత్రి సన్మాని ంచి వీడ్కోలు పలికారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ప్రజారోగ్యశాఖ ఎస్‌ఈ కందుకూరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ ఈఈ రాము లు, బీజేపీ, బీఆర్‌ఎస్ ఫ్లోర్‌లీడర్లు బండారు ప్ర సాద్, అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్లు ఉన్నారు.

కౌన్సిల్ హాల్ ప్రారంభం..

మున్సిపల్ కార్యాలయంలో రూ.1.50కోట్లతో నిర్మించిన కౌన్సిల్ హాల్‌ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అదే విధంగా మున్సిపా లిటీకి సంబంధించిన 8 కొత్త ఆటోలు, రెండు ట్రాక్ట ర్లను, అంతకు ముందు బీట్‌మార్కెట్ వద్ద స్ట్రీట్ ఫుడ్ కోర్టును, బీటీఎస్‌లో అంబేదర్కర్ నూతన భవనాన్ని ప్రారంభించారు.



చైర్మన్ దంపతులను సన్మానిస్తున్న మంత్రి



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కౌన్సిలర్ నవీన్‌గౌడ్ చిత్రంలో మంత్రి వెంకట్‌రెడ్డి



కౌన్సిలర్లకు మెమొంటో అందజేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. చిత్రంలో నాయకులు తదితరులు

శ్రీశైలం సొరంగం పూర్తితో జిల్లా సస్యశ్యామలం

తిప్పర్తి : శ్రీశైలం సొరంగ మార్గాన్ని రెండు సంవత్స రాలలో పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తానేధార్‌పల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు కొండ్ర సైదులు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కొండ్ర సైదులు మృతి బాధాకరమన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కంకణాల పల్లి నుంచి చందనపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మా ణానికి రూ.16కోట్లు మంజూరు చేశానని తెలిపారు. అదే విధంగా శేషమ్మగూడెం వద్ద రూ.6.50కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మం జూరు చేస్తానన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, నాయకులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి, షబ్బీర్‌బాబా, శ్యాం సుందర్ పాల్గొన్నారు.



తానేధార్‌పల్లిలో మాట్లాడుతున్న మంత్రి వెంకట్‌రెడ్డి

పైచదువులకు మంత్రి ఆర్థికసాయం

నార్కట్‌పల్లి : మండలంలోని ఎనుగులదోరి గ్రామా నికి చెందిన పాటి భిక్షంరెడ్డి ఇటీవల మృతి చెం దారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉండడంతో వారి పైచదువులకు గాను శనివారం మంత్రి కోమ టిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.లక్ష ఆర్థికసాయంఅందించి నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చూడాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సూచించారు. శనివారం మునుగోడులోని తన క్యాంపు కార్యాల యంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పరంగా నిర్మించే పాఠ శాలలు, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ఇతర అవసరాలకు భూమి ఉండేలా చూడాలన్నారు. ఇప్పటికే అనేక మంది ప్రభుత్వ భూములు కబ్జాచే సినట్లు తన దృష్టికి వచ్చిందని, వాటిని స్వాధీనం చేసుకొని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. అంతే కాకుండా రోడ్ల నిర్మాణంలో మూలమలుపులు ఉం డడంతో అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా యని, అవి లేకుండా రైతులను ఒప్పించి రోడ్లు నేరు గా వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట చండూరు ఆర్డీఓ శ్రీదేవి, తహసీల్దార్ నరేందర్, తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

హామీలు అమలు చేయలేక దాడులు

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : ఇచ్చిన హామీలను అమలు చేయాలని కాంగ్రెస్‌ను ప్రశ్నిస్తే ప్రతి పక్ష పార్టీలకు చెందిన నాయకులపై భౌతికదాడులు చేయడంతో పాటు పోలీసు కేసులు నమోదు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. మండ లంలోని వనిపాకల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మేడి ఉపేందర్‌పై ఇటీవల దాడి చేసిన నిందితులను అరెస్ట్ చేయాలని శనివారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆందోళన చేశారు. ఘటనపై ఇరువర్గా లకు చెందిన వారిపై కేసులు నమోదు చేసినట్లు స్థానిక ఎస్‌ఐ ధర్మా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిపై ఎలా కేసు నమోదు చేస్తారని మాజీ ఎమ్మెల్యే ఆందోళన చేసేందుకుగాను సిద్ధమవుతుండగా నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి ఫోన్‌లో మాజీ ఎమ్మెల్యేతో మాట్లాడి దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకుం టామని హామీ ఇవ్వడంతో ఆయన పోలీస్‌స్టేషన్ నుంచి బయటికి వెళ్లారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. సోషల్ మీడియా వేదికగా అధికార పార్టీని ప్రశ్నిస్తున్నారని బీఆర్‌ఎస్ నాయకులపై దాడులకు దిగుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మెం డె సైదులు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, నాయకులు సుంకరి యాదగిరిగౌడ్, జనగాం నర్సింహగౌడ్, కందాటి రమేష్‌రెడ్డి, కొలను సతీష్‌గౌడ్, నాతి శ్రీను, పొట్లపల్లి చిన్నస్వా మి, చిత్రగంటి ప్రవీణ్, బొల్గూరి సైదులు, ఆగు అశోక్, జిట్ట శేఖర్ పాల్గొన్నారు.



చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే లింగయ్యతో మాట్లాడుతున్న పోలీసులు

నిస్వార్థంగా పనిచేసే నాయకులకే పదవులు



చిట్యాలలో మున్సిపల్ పాలకవర్గ వీడ్కోలు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల : నిస్వార్థంగా పనిచేసే నాయకులకు పద వులు దానంతట అవే వస్తుంటాయని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పాలకవర్గ పదవీకాలం పూర్తైన సందర్భంగా వీడ్కోలు సమావే శాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి మాట్లాడదారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదా మోహన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్‌లు కోనేటి కృష్ణ, జమాం డ్ల జయమ్మ శ్రీనువాస్‌రెడ్డి, జడల పూలమ్మ చినమ ల్లయ్య, పందిరి గీతా రమేష్, జిట్ట పద్మ బొం దయ్య, బెల్లి సత్తయ్య, సిలివేరు మౌనిక శేఖర్, రెముడాల లింగస్వామి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

చిట్యాల : మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధా న్యతనిస్తున్నట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం మున్సిపాలిటీలో రూ.12.50కోట్లతో అమృత్2.0 పథకంలో భాగం గా నిర్మించనున్న మంచినీటి ట్యాంకుల నిర్మాణ పనులకు, రూ.20లక్షలతో నిర్మించనున్న శ్మశాన వాటిక ప్రహారి నిర్మాణ పనులకు ఆయన శంకు స్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వీరేందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, పలువురు అధికారులు, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

యూటీఎఫ్‌తోనే సమస్యలు పరిష్కారం

మునుగోడు : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు యూటీఎఫ్ సంఘంతోనే పరిష్కారమ వుతాయని ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మునుగోడు, పలివెల, ఉన్నత పాఠశాలల్లో పర్యటించి త్వరలో జరిగే ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధా న్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆయన వెంట యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.రాములు, పెరిక నర్సింహ తదిత రులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించేది బీజేపీ

నల్లగొండ టూటౌన్ : రాజ్యాంగ పరిరక్షణకు కట్టు బడి ఉండి అమలు చేసి గౌరవించేది బీజేపీనే అని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు అన్నారు. శనివారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సవిధాన్ గౌరవ అభియాన్ కార్యశా లలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, నూకల నరసింహారెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పిల్లి రామరాజుయాదవ్ తదితరులు ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

కనగల్ : నల్లగొండలో ఈ నెల 28న నిర్వహించ నున్న రైతు మహాధర్నాను విజయవంతం చేయా లని మాజీ ఎంపీపీ కరీంపాషా, బీఆర్‌ఎస్ మం డల అధ్యక్షుడు అయితగోని యాదయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డాడు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కడారి కృష్ణయ్య, సీనియర్ నాయకులు సుంకిరెడ్డి వెంకటరెడ్డి, రమేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



హ్యుందాయ్ కంపెనీ అధునాతన గ్లోబల్ ఈవీ టెక్నాలజీతో తయారు చేసిన ఎలక్ట్రిక్ క్రెటా కారును శనివారం నల్లగొండ పట్టణ పరిధిలోని సస్‌సాయి హ్యుందాయ్ షోరూమ్‌లో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ (డీటీసీ) వాణి ప్రారంభించారు.

దాతలు ముందుకు రావాలి

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని శ్రీవారిజాల వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. శనివారం మన ఊరు- మన గుడి కార్యక్రమం స్ఫూర్తితో పట్టణానికి చెందిన పసునూరి రమేష్ -పద్మ దంపతులు అభిషేకం గంగాళం ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సం దర్భంగా దాతలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు కారం పూడి వెంకటాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు దోసపాటి ప్రసాద్, రమేష్, విష్ణుమూర్తి తదితరులు ఉన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

చిట్యాల : మండలంలోని తాళ్లవెల్లెంల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి అందజేశారు. ఈ ఆట వస్తువులను డిస్ట్రిక్ చైర్‌పర్సన్ యూత్ ఎంపవర్ మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రతినిధి లయన్ రేపాల మదన్‌మోహన్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో చిట్యాల లయన్స్‌క్లబ్ అధ్య క్షుడు జనగాం రవీంధర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నర్సింహగౌడ్, కోశాధికారి కొల్లోజు శ్రీకాంత్, జాయింట్ కార్యదర్శి పంతంగి కరుణాకర్ గౌడ్, ఎంజేఎఫ్ ఆమంచి రాజలింగం, జోన్ చైర్‌ప ర్సన్ సతీష్‌కుమార్, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే భవిష్యత్తు

శాలిగౌరారం : ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగ లకు భవిష్యత్ ఉంటుందని ఎంఎస్పీ, ఎమ్మా ర్పీఎస్‌ల ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్లు కం దుకూరి సోమన్న, బోడ సునిల్ అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఉమ్మడి నల్ల గొండ జిల్లా వ్యాప్తంగా చేపట్టిన 'లక్ష డప్పులు వేల గొంతులు'రథయాత్ర శుక్రవారం రాత్రి మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక అం బేద్కర్ చౌరస్తా మహాప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వ హించారు. రథయాత్రకు డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నె బోయిన సుధాకర్, కురుమ సంఘం జిల్లా అధ్య క్షుడు జమ్ము రమేశ్, కూతాటి సోమయ్య, సుల్తాన్ వెంకన్న, పర్వతం ఆంజనేయులు, కాంగ్రెస్, బీఆర్ ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేశ్, కల్లూరి నాగరాజు మద్దతు తెలిపి కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఎస్పీ, ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాసులు, ఇరిగి శ్రీశైలం, శంకర్, మల్లిక, అంజి, రాణి పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

నల్లగొండ టౌన్ : గీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని గీత పనివారాల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పబ్బు వీరస్వామి డిమాండ్ చేశారు. శనివారం పట్టణం లోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిం చారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె సైదులు, పల్లె శంకర్‌గౌడ్, లాలు, సైదిరెడ్డి, లెనిన్, దుర్గయ్యగౌడ్, సుజాత పాల్గొన్నారు.

విద్యార్థులతో ముఖాముఖి

నల్లగొండ టూటౌన్ : మహాత్మాగాంధీ యూనివ ర్సిటీలో గణిత విభాగం ఆధ్వర్యంలో విభాగ అధిపతి డాక్టర్ మద్దిలేటి పసుపుల ఆధ్వర్యంలో గణిత మూలాలు-వాస్తవ విశ్లేషణ అనే అంశంపై విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రొ ఫెసర్ ఎనొ.ఫాల్ పాల్గొని మాట్లాడారు. కార్యక్ర మంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ్‌సా గర్, జి.ఉపేందర్‌రెడ్డి, అధ్యాపకులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థు లకు ఆ పాఠశాలలో 1985-86లో పదోతరగతి చది విన పూర్వవిద్యార్థులు శనివారం స్టడీ మెటీరియ ల్‌ను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

నల్లగొండ : పట్టణంలోని జెడ్పీ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, సిబ్బంది జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. అనం తరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిబ్బం ది గిరిధర్, కొప్పు రాంబాబు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌బీ డీఎస్పీ రమేష్ మాట్లాడారు. ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఆయన సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఏఓ శ్రీనివాస్, ఆర్‌ఐలు సూరప్పనాయుడు, సంతోష్, శ్రీనివాస్ ఉన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

నల్లగొండ టూటౌన్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఎంజీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ్‌సాగర్ అన్నారు. శనివారం ఎంజీయూలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వ హించారు. అనంతరం డాక్టర్ లక్ష్మల్ల మధు మాట్లా డారు. అంతకు ముందు వ్యాసరచన పోటీలు నిర్వ హించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అం దజేశారు. కార్యక్రమంలో డాక్టర్ మద్దిలేటి పసు పుల, డాక్టర్ ఆనంద్, నీలకంఠం, స్వప్న, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ) : ఓటరు దేశానికి యజమాని అని సామాజిక వేత్త దుశ్చర్ల సత్యనారాయణ అన్నారు. ఎన్జీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లా డుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటును మించిన ఆయుధం లేదన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కోటయ్య, ఎకనామిక్స్ అధ్యాప కుడు మునిస్వామి, ఎం.వెంకట్‌రెడ్డి, బి.అనిల్‌కు మార్, కె.శివరాణి, ఏ.మల్లేశం, ఎం.సావిత్రి, ఎన్ ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.



నల్లగొండ : ప్రతిజ్ఞ చేస్తున్న జెడ్పీ సిబ్బంది

చండూరు : చండూరు, గట్టుప్పల్ మండల కేంద్రా లలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్లు దశరథరెడ్డి, రాములు, సీనియర్ అసిస్టెంట్ శివకుమార్, ఆర్‌ఐ సురేష్, సాయి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణనాయక్ విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు నిర్వ హించిన ముగ్గుల పోటీల్లో ఉత్తమ ముగ్గులను ఎం పిక చేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో ఎంఈఓ సైదానాయక్, ఆర్‌ఐలు, బీఎల్‌ఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గట్టుప్పల్ మండల కేంద్రంలో విద్యార్థుల ర్యాలీ

తిప్పర్తి : ప్రతిఒక్కరూ ఓటు హక్కును నిజాయితీగా సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ స్వప్న అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బీఎల్‌ఓలను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ నర్సిం హనాయక్, డీటీ ఆబేదాబేగం, ఆర్‌ఐ ప్రసన్న, ఉపా ధ్యాయులు సదానందం తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రా యుధమని తహసీల్దార్ గుగులోతు ప్రసాద్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీ డీఓ కార్యాలయంలో వేర్వేరుగా సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఓటరు దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీఓ చింతమల్ల చలపతి, డీటీ సుకన్య, ఆర్‌ఐ కుమార్‌రెడ్డి, ఏపీఓ రాంమోహన్, ఆయా కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



రామగిరి(నల్లగొండ) : మాట్లాడుతున్న దుశ్చర్ల సత్యనారాయణ

నార్కట్‌పల్లి : జాతీయ ఓటరు దినోత్సవం సంద ర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారం అధికారులు ప్రజలతో ప్రతిజ్ఞ చేయిం చారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర రావు, ఎంపీడీఓ ఉమేష్, ఎస్‌ఐ క్రాంతికుమార్, ఎస్‌ఐ నర్సిరెడ్డి, నాయబ్ తహసీల్దార్ రామకృష్ణ, ఆర్‌ఐ తరుణ్, విజయరెడ్డి తదితరులు ఉన్నారు.

మర్రిగూడ : 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని హెచ్‌ఎం కె.శ్రీనివాస్ అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం .బాలరాజు, రేణుక, సిరాజ్, కృష్ణారెడ్డి, రమణ, నీలిమా, వేదవతి, రమాదేవి, మృణాలి ఉన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలి

కేతేపల్లి : 18సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించి ఓటరుగా తమపేరు నమోదు చేయించుకోవాలని కేతేపల్లి తహసీల్దార్ ఎస్.మధుసూదన్‌రెడ్డి కోరారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మం డల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ నాగలక్ష్మి పాల్గొన్నారు.